# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.10.07.2018.**

**<u>ఆటోలో తోటి ప్రయాణీకురాలి హ్యాండ్ బ్యాగును దొంగిలించిన నిందితురాలు అరెస్ట్</u>**

***ఆమె వద్దనుండి సుమారు రూ.1 లక్ష విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.10.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ది.10.06.2018న ఆటోలో ప్రయాణిస్తూ తోటి ప్రయాణీకురాలి వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆమెను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి 42 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు వెండి పట్టీలు, రెండు సెల్‌ఫోన్‌లు, రూ.200/ల నగదు మొత్తం కలిపి రూ.1 లక్ష విలువైన చోరీ సొత్తుతో పాటు ఇతర ధృవపత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ కుద్దూస్‌నగర్‌కు చెందిన 49 సం॥ల మహిళ నగరంలో పలు ప్రాంతాల్లో సంచరిస్తూ పూల వ్యాపారం చేస్తుంది. ది.10.06.2018న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో గుంటూరు జిల్లా ఉండవల్లికి చెందిన 35 సం॥ల ఒక మహిళ రైల్వేస్టేషన్ వద్ద సర్వీసు ఆటో ఎక్కింది. అదే సమయంలో నిందితురాలు కూడా అదే అదే సర్వీసు ఆటో ఎక్కడం జరిగింది. ప్రక్కనే ఉన్న ప్రయాణీకురాలి వద్ద హ్యాండ్ బ్యాగ్ ఉండటాన్ని గమనించి ఎలాగైనా ఆమెకు తెలియకుండా హ్యాండ్ బ్యాగ్‌ను చోరీ చేయాలని నిర్ణయించుకుంది. కాళేశ్వరరావు మార్కెట్ వద్దకు ఆటో చేరుకున్న తరువాత తోటి ప్రయాణికురాలు అడావిడిగా ఆటో దిగుతూ తన హ్యాండ్ బాగ్‌ను ఆటోలో మరచిపోవడం గమనించి దానిని ఉద్ధేశ్యపూర్వకంగా దొంగిలించి కొంత దూరంలో నిందితురాలు కూడా ఆటో దిగి వెళ్ళిపోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితురాలు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.10.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నిందితురాలిని అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి 42 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు వెండి పట్టీలు, రెండు సెల్‌ఫోన్‌లు, రూ.200/ల నగదు మొత్తం కలిపి రూ.1 లక్ష విలువైన చోరీ సొత్తుతో పాటు ఇతర ధృవపత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--